**MARKING SCHEME FOR SAMPLE QUESTION PAPER (2019-20)**

**FOR THE BOARD EXAMS MARCH/APRIL 2020**

**తెలుగు** **MARKS: 80**

**CLASS: X** **TELUGU A.P- CODE: 007** **TIME: 3Hrs**

సూచనలు:

1. విద్యార్థి వ్రాసిన సమాధానములో, సమాధానమునకు కేటాయించిన మార్కులలో అక్షరదోషములు ఎన్ని ఉన్ననూ 1/5 వంతునకు మించి మార్కులు తగ్గించరాదు.
2. ఒకే దోషం పునరావృత్తమైన దానిని ఒక దోషం గానే పరిగణించాలి.
3. ఒక సమాధానం రెండుసార్లు వ్రాసిన, అడిగిన ప్రశ్నల కంటె అధికం వ్రాసిన, అన్నిటినీ మూల్యాంకనం చేసి, అధిక గుణములు వచ్చిన సమాధానములనే పరిగణనలోకి తీసుకోవలెను.
4. మూల్యాంకనం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సాగాలి. అయితే విద్యాప్రమాణాలను కాపాడటం కూడా మూల్యాంకన కర్తల విధి అని గ్రహించాలి.

భాగం – ఎ

1\. అపరిచిత గద్య జవాబులు:

ఒక్కొక్క సరైన జవాబునకు రెండు మార్కుల చొప్పున 5 x 2 = 10 మా

బ్రాకెట్లలో ఇచ్చిన అక్షరాన్ని గుర్తించి, సమాధానం కూడా వ్రాయవలెను.

i) ఇ) రాయప్రోలు

ii) అ) దేశభక్తి

iii) ఆ) 1905

iv) ఈ) బసవరాజు

v) ఆ) రాట్నం

## భాగం - బి

2. లేఖారచన 1 x 5 = 5 మా

స్థలం, తేదీ ½ మా

సంబోధన ½ మా

చిరునామా ½ మా

సంతకం ½ మా

విషయానుగుణంగా వ్రాసిన 2 మా

వాక్యనిర్మాణం, దోషరహితం 1 మా

3. వ్యాసరచన 1 x 8 = 8 మా

ఉపోద్ఘాతము, వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు 1 మా

విషయ విశ్లేషణ, పరిజ్ఞానం – పరిశీలన
విషయ ప్రాధాన్యత } 5 మా

జాతీయాలు, సామెతలు సూక్తులు

సందర్భానుసారం వ్రాసిన 1 మా

చక్కని దస్తూరి, దోషరహితం, ముగింపు 1 మా

i) అవినీతి అంతం ప్రగతికి మూలం ii) విద్యార్థులు – క్రమశిక్షణ

iii) విజ్ఞాన యాత్రలు iv) మాతృభాష గొప్పదనం

## భాగం – సి

4. ఛందస్సు 4 x 1 = 4 మా

i) ఇ) మత్తేభము

ii) ఇ) స,భ,ర,న,మ,య,వ

iii) అ) వృత్తజాతి

iv) ఈ) 20 అక్షరాలు

5. సంధులు 4 x 1 = 4 మా

i) ఇ) ముత్యపుటుంగరం

ii) అ) ద్విరుకము యొక్క పర రూపము

iii) ఇ) గసడదవాదేశ సంధి

iv) అ) విశేషణ విశేష్యములతో కూడినది

6. సమాసాలు 2 x 1 = 2 మా

i) ఇ) బహువ్రీహి

ii) ఆ) ద్వంద్వ సమాసం

7. అలంకారాలు 2 x 1 = 2 మా

i) ఈ) ఉపమాలంకారం

ii) ఆ) యధాసంఖ్యాలంకారం

8. జాతీయాలు 4 x 1 = 4 మా

అర్థవంతంగా వాక్యప్రయోగం చేసిన ఒక్కొక్క జవాబుకు 1 మా

i) కనువిప్పు

ii) పుస్తకాల పురుగు

iii) కాలక్షేపం

iv) చమత్కారం

v) తునాతునకలు

vi) తామరతంపర

9. సామెతలు 2 x 1 = 2 మా

i) పిట్టకొంచెం కొంచెం కూత ఘనం (చిన్నవయస్సులోనే ఘన కార్యాలు చేయడం)

ii) రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు (అదృష్టం కలసి రావడం)

iii) మానవసేవే మాధవసేవ (కష్టాల్లో ఉన్నవారికి సేవ చేస్తే దేవునికి చేసినట్లే)

iv) చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం (ముందు జాగ్రత్త లేకపోవడం)

10. పర్యాయపదాలు 2 x 1 = 2 మా

i) అ) సుధ, పీయూషము

ii) ఆ) విధము, రీతి

## భాగం - డి

11. ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. 1 x 4 = 4 మా

జవాబు సంతృప్తికరంగా, అర్థవంతంగా పాఠానుగుణంగా వ్రాయాలి

మంచి వాక్యనిర్మాణం, దోషరహితంగా చక్కని ముగింపుతో వ్రాయాలి

i) అర్థములు నిత్యములు కావు. దొరికిన దానితో తృప్తిపడే వాడే ధన్యుడు. బుద్ధిమంతుడు సత్వరముగా ధర్మము ఆచరించవలెను. జీవనార్థము మిక్కిలి ఆయాసపడుట వ్యర్థము.

ii) అనాథలపై సానుభూతి, వారిని ప్రయోజకులుగా చేయుట. మానవత్వం, అంకితభావం, మంచిపనులు చేయునప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా తాను అనుకున్న పనిని సాధించుట. మొదలైన అంశాలతో కూడిన జవాబు వ్రాయాలి.

12. ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు వ్రాయండి. (లఘు ప్రశ్నలు) 1 x 2 = 2 మా

సమాధానం సూటిగా, స్పష్టంగా, క్లుప్తంగా, దోషరహితంగా వ్రాయాలి.

i) తల్లినుండి తెలివితేటలు, తండ్రినుండి వేగం, సాహసం మరియు చురుకుదనము వంటి విషయాలు నేర్చుకున్నదనే అంశాలను వ్రాయాలి.

ii) నాగార్జునుడు శాతవాహనుల గురువు. భౌద్ధమతాచార్యుడు. విద్యావ్యాప్తికి కృషి చేసినవాడు. విశ్వవిద్యాలయాలను స్థాపించాడు.

13. గద్య సందర్భాలు 2 x 3 = 6 మా

(రెండు అర్థ సందర్భాలు వ్రాయాలి)

పరిచయం: కవి, పాఠం పేరు 1 మా

సందర్భం: సరైన సందర్భమును వ్రాసిన 1 మా

భావం: అర్థవివరణతో భావాన్ని వ్రాసిన 1 మా

14. ప్రతిపదార్థం 1 x 7 = 7 మా

అన్వయక్రమం 2 మా

సంధిపదాలను విడదీసిన, 1 మా

సరైన అర్థాలను వ్రాసిన 4 మా

15. ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. (పద్య ప్రశ్నలు) 1 x 4 = 4 మా

i) మంత్రాలతో చింతకాయలు రాలవు. సామాజిక అసమానతలు. చరిత్రలో ప్రముఖ దినాలు. ప్రకృతి అందాలు. ఈ అంశాలతో జవాబును వ్రాయాలి.

ii) శివాజీ పరస్త్రీలను తల్లిగా భావించుట. స్త్రీల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన వారిని శిక్షించుట. స్త్రీలు భారతీయ సమాజానికి భాగ్య కల్పలతలు. పరమత సహనాన్ని పాటించే మనస్తత్వం శివాజీది.

16. పద్య సందర్భాలు 2 x 3 = 6 మా

(రెండు అర్థ సందర్భాలు వ్రాయాలి)

పరిచయం: కవి, పాఠం పేరు 1 మా

సందర్భం: సరైన సందర్భమును వ్రాసిన 1 మా

భావం: అర్థవివరణతో భావాన్ని వ్రాసిన 1 మా

17. ఉపవాచక ప్రశ్నలు: 2 x 4 = 8 మా

i) దశరథుడు తనకు సంతానం లేదని దిగులు చెందాడు. అశ్వమేధ యాగాన్ని చేయుట. ఋష్యశృంగుని ఆహ్వానించుట. పుత్రకామేష్టి యాగాన్ని చేయుట. ఫలితంగా రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు జన్మించుట.

ii) రావణుడు మారీచుని సాయం కోరుట. మారీచుడు బంగారులేడిగా మారుట. సీత బంగారు లేడిని తెమ్మని శ్రీరాముని అడుగుట. రాముడు ఆపదలో ఉన్నాడని భావించి, లక్ష్మణుని పంపుట. రావణుడు సన్యాసి వేషంలో వచ్చి సీతను అపహరించుట.

iii) రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతం దగ్గరకు రావడం. సుగ్రీవుడు హనుమంతుని పంపుట. సీతాపహరణ గురించిన జాడ సుగ్రీవుడు తెలుపుట. సుగ్రీవుడు శ్రీరాముడు అగ్నిసాక్షిగా మిత్రులగుట.

iv) రామరావణ యుద్ధం ఆకాశానికి ఆకాశం సముద్రమునకు సముద్రం అన్నట్లు ఉంది. ఇంద్రుడు మాతలిని దివ్యరథంతో పంపుట. రావణ సైన్యం సమూలంగా నాశనమగుట. బ్రహ్మాస్త్రం ప్రయోగం చేసి రావణ సంహారం చేయుట.

#######